# నేను మారాలి

వి. రామగోపాలరావు

తాతయ్య తీర్థయాత్రలకని వెళ్ళి రైలు ప్రమాదంలో చనిపోయి నన్ను ఒంటరివాడిని చేసేశాడు. తాతయ్య శవం కూడా గుర్తుపట్టలేని విధంగా ఉన్నప్పటికీ తాతయ్యపై వేసి ఉన్న లుంగీ పంచె,



పక్కనే పడివున్న ఎర్ర రంగు తోలుసంచి వల్ల గుర్తుపట్టి ఆ ప్రమాద స్థలంలోనే తాతయ్యకు దహన సంస్కారాలు చేసినప్పటినుండీ తాతయ్యను తలుచుకోని రోజంటూ లేదు. గుండెలు పగిలేలా ఏడ్చాను... గొంతు పోయేలా అరిచాను... కానీ ఏం లాభం? తాతయ్య తిరిగిరాడు కదా!

తాతయ్య నిజంగా నా పాలిట దేవుడు. నాకు ఊహ తెలిసేనాటికే అమ్మా, నాన్నా చనిపోయారు. మాది బాగా బతికిచెడ్డ కుటుంబమట... అందువల్ల చుట్టాల రాకపోకలు కూడా లేవు. అప్పట్నుంచీ నా ఆలనాపాలనా అంతా తాతయ్యే చూసేవాడు. మా నాన్న తరపువాళ్లు నన్ను తీసుకెళతానని అంటే వాళ్లని ఏదోలాగ బ్రతిమాలి, నా కూతురు కొడుకుని నేనే పెంచుకుంటానని చెప్పి తన దగ్గరే ఉంచేసుకున్నాడు. కలెక్టరాఫీసులో గుమస్తాగా చేసి రిటైర్ అయినా సరే నాకు ఏ విషయంలోను లోటు రానిచ్చేవాడు కాదు. ప్రతి పండక్కి బట్టలు కొనడం, జాతరలకు తీసుకెళ్ళడం, నేనేదంటే అదే... ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా జరిపించాడు.

కానీ నేనే తాతయ్యను పెద్దగా పట్టించుకునేవాణ్ణి కాదు. ఎంత రాత్రయినా నాకోసం అన్నం తినకుండా ఉండేవాడు... నేను బయటనుంచి వచ్చి, నువ్వు అన్నం తిన్నావా? అని కూడా అడక్కుండా నేను తినేసి పడుకునేవాడిని... మిగిలినదేదో నా తర్వాత తినేవాడు. తాతయ్య మీద ప్రేమ లేదని కాదు కానీ, తనంత ప్రేమగా ఉండలేకపోయానని చెప్పడానికి సిగ్గేసినా సరే అక్షరాలా అది మాత్రం నిజం. 25 సంవత్సరాలు నిండినా నన్ను పసిపిల్లవాడిలాగానే చూసుకునేవాడు. శనివారం వస్తే చాలు నా ఒళ్ళంతా నూనె రాసి, నలుగు పెట్టి కుంకుడురసంతో తలస్నానం చేయించేవాడు. కానీ తాతయ్య తలపై కుంకుడు రసం పొయ్యమంటే మాత్రం ఏదో వంక పెట్టి తప్పించుకునేవాడిని.

తప్పు చేశానని ఎంత పశ్చాత్తాపపడితే మాత్రం ఏం లాభం? తాతయ్య తిరిగిరాడు కదా! ఇంట్లో ఒక్కడినే అయిపోయాను. ఏ వస్తువు చూసినా తాతయ్యని చూసినట్లే అనిపించేది. తాతయ్య నన్ను పిలుస్తున్నట్లు, పడుకునేటప్పుడు జోలపాట పాడుతున్నట్లు అనిపించడం చాలా ఎక్కువైంది. తాతయ్య మమకారం కావాలి... తాతయ్యకు విసుగొచ్చేంతవరకూ ఊసులు చెప్పాలి. తాతయ్యకు నలుగుపెట్టి స్నానం చేయించాలి. ఎన్ని అనిపిస్తే మాత్రం ఏం లాభం?

తాతయ్య ఫొటో పెద్దది చేసి ఫ్రేమ్ కట్టించి గోడకు తగిలించాను. దానికి ఖరీదైన పెద్ద దండ వేశాను. అన్ని దేవస్థానాలలో తాతయ్య పేరు మీద నిత్యాన్నదాన పథకం కింద డబ్బులు కూడా కట్టాను. ఎన్ని చేసినా నా మనస్సు మాత్రం నన్ను వెక్కిరిస్తూనే ఉండేది. ''బ్రతికున్నప్పుడు బండచాకిరీ చేయించుకుని, కనీసం ఆప్యాయంగా కూడా మాట్లాడకుండా తాతయ్యే కదా!... అని అశ్రద్ధ చేసిన నువ్వు, ఇప్పుడు దండలు వేసి, గుళ్ళో డబ్బులు కడితే ప్రేమ ఉన్నట్లేనా?'' అంటూ రూపంలో తెలియని వ్యక్తులు వచ్చి నా చుట్టూ గోల చేస్తున్నట్లు అనిపించేది. తాతయ్య స్మృతులే గుర్తు చేసుకుంటూ ఆరోజు రాత్రి చాలా ఆలస్యంగా పడుకున్నాను.

***

''ఒరేయ్ నాయనా! చిట్టీ లేవరా... టైమ్ తొమ్మిదయింది. నా మీద బెంగ పెట్టుకున్నట్లున్నావు... బాగా చిక్కిపోయావు. తలుపులేంటి? ఇలా బార్లా తీసేశావు..'' మంచి నిద్రలో వున్న నేను కళ్లు నులుముకుంటూ లేచి... తెల్ల చొక్కా, తెల్ల పంచె వేసుకొని ఎదురుగా నవ్వుతూ మాట్లాడుతున్న తాతయ్యను చూసి ''ఏం తాతయ్యా.. దేవుళ్ళని చూడ్డానికని తీర్థయాత్రలకు వెళ్ళి దేవుళ్ళ దగ్గరే వుండిపోయావా! కలలోకొచ్చి ఓదార్చినంత మాత్రాన నా బాధ పోతుందనుకుంటున్నావా?''

''ఒరేయ్ చిట్టీ ఇది కల కాదురా నిజమే...''

''హు.. నాకు రోజూ ఇలాగే అనిపిస్తోంది. ఈరోజు కొత్తేమీ కాదులే''...

''ఒరేయ్ చిట్టీ నిద్రమత్తు వదలరా ... నిజంగానే వచ్చాను చూడు.. రైలు ప్రమాదంలో నేను చనిపోలేదు. నా కుడి కాలు విరిగిపోయింది. పూర్తిగా నయం అయిన తర్వాత వద్దామని, లేకపోతే నువ్వు చాకిరీ చేయలేవని ఆసుపత్రిలోనే ఉండి తగ్గిన తర్వాతే వచ్చాను'' అంటూ తాతయ్య నా చొక్కా పట్టుకొని నా నిద్రమత్తు వదిలేలా గట్టిగా అరిచిన తర్వాత కూడా నాకు అది నిజమని నమ్మటానికే చాలా సమయం పట్టింది. ఒళ్లంతా ఝల్లుమంది. శరీరంపై రోమాలు లేచి నిలబడ్డాయి. కళ్ల ముందు తాతయ్య ఉన్నాడే కానీ నా కళ్ళల్లో నీళ్లు తిరగడం వల్ల తాతయ్య ముఖం సరిగా కనబడలేదు. తాతయ్యా... తాతయ్యా.. అంటూ ఆనందంతో తాతయ్యను గట్టిగా కౌగిలించుకుని వెక్కి వెక్కి ఏడ్చాను. ''వెర్రి నాగన్నా నాకేం కాలేదుగా'' అంటూ తాతయ్య ఓదార్చాడు.

''మరి... అక్కడ నీ సంచి, పంచె ఎందుకున్నాయి?'' అని నా అనుమానం వ్యక్తం చేశాను.

''ఎవరివో తెలియక అవన్నీ అక్కడ ఉంచేసి ఉంటారు. అప్పటికే నన్ను ఆస్పత్రిలో జాయిన్ చేసేశారు.''

''అక్కడ ఉన్న శవం నీదే అనుకుని... అన్నీ చేసేశాను'' అంటూ చిన్నబుచ్చుకున్న నావైపు చూసి ''పోనీలే... నేను చనిపోతే నాకు ఏఏ సత్కార్యాలు చేస్తావో ముందే తెలిసిపోయింది'' అన్నాడు తాతయ్య నన్ను నవ్వేలా చేయడానికి ప్రయత్నిస్తూ.

***

చనిపోయాడనుకున్న తాతయ్య మరలా తిరిగొచ్చాడంటే దేవుడు నా మొర విని... నా తాతయ్యను నాకు తిరిగిచ్చేశాడనిపించింది. ఉదయాన్నే లేచి తాతయ్యకు బెడ్ కాఫీ ఇచ్చే దగ్గర్నుంచి రాత్రి పడుకునేటప్పుడు ఒళ్ళు పట్టేవరకు అన్నీ చేసేవాడిని. ప్రతీ శనివారం తాతయ్య వంటికి నలుగు పెట్టి తలస్నానం చేయించేవాడిని. తనకి కావలసిన రామాయణ మహాభారత, భాగవత పుస్తకాల్ని గోరక్‌పూర్ నుంచి తెప్పించాను. నన్ను తాతయ్య గతంలో ఎంత అల్లారుముద్దుగా చూసుకున్నాడో అంతకంటే ఎక్కువగా చూసుకొనేవాడిని.

***

గోదావరి పుష్కరాలకు తాతయ్య నన్ను కూడా రమ్మన్నాడు కానీ, ఆఫీసులో సెలవు దొరక్క తాతయ్య ఒక్కడ్నే వెళ్లమన్నాను. తాతయ్య వెళ్ళిన తర్వాత నాకు ఏమీ తోచకపోవడంతో మా స్నేహితులతో సినిమాలకు, పార్కులకు ఎక్కువగా వెళ్ళేవాడిని. ఒక్కొక్కసారి ఆఫీసులో పని ఎక్కువగా వుంటే ఆఫీసులోనే ఉండిపోయేవాడిని... తాతయ్య పుష్కరాల నుంచి తిరిగి వచ్చి బస్టాండు నుంచి ఫోన్ చేశాడు. ముందురోజు రాత్రి ఆఫీసు పని చేసి ఆలస్యంగా పడుకున్నాను. బస్టాండుకు వెళ్ళడానికి బద్ధకమేసి రిక్షాలో వచ్చెయ్యమన్నాను. తాతయ్య ఎప్పుడు వచ్చాడో గుర్తులేదు కానీ... వంట అంతా


కాస్మటిక్ దంతవైద్యం




"మొదటి ఫోటోలో చూశారా? ఎత్తుపళ్ళు, సందులతో ఎంతో నరకం అనుభవించా. ఫ్రెండ్స్‌తో కలవాలంటేనే సిగ్గుగా వుండేది. అందుకే స్మైల్ డిజైనింగ్ చేయించుకున్నా!! రెండవ ఫోటోలో చూడండి కేవలం మూడు సిటింగుల్లో ఎంత స్మార్ట్‌గా తయారయ్యానో!!!"




స్పెషలిస్ట్ కామెంట్....

★ఎత్తుపళ్ళు, పళ్ళ మధ్య సందులతో ముఖం షేపు మారిపోతుంది. ఉన్న వయసుకంటే ఎక్కువగా కనిపిస్తారు.

★వీరిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తక్కువగా ఉంటుంది.

★కాస్మటిక్ దంతవైద్యంలో ఇటువంటి ఎన్నోసమస్యలకు సరైన పరిష్కారాలున్నాయి. దీనికి తగ్గ టెక్నాలజీ, స్పెషలిస్ట్‌లు మా వద్ద ఉన్నారు.

పార్థ దంతవైద్యశాల

స్కిల్ స్క్వేర్ కాంప్లెక్స్, టి.టి.డి. కళ్యాణ మండపం ప్రక్కన, లిబర్టీ సెంటర్, హిమాయత్ నగర్, హైదరాబాదు
ఫోన్:040-55991010, 23222200

ఆర్.టి.సి. బస్టాండ్ వెనుక, శ్రీనివాసం కాంప్లెక్స్ ఎదురుగా, పెద్దకాపు లేఔట్, తిరుపతి
ఫోన్:0877-2250555, 2250105

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు మరియు రిటైరయిన వారి దంత చికిత్సల బిల్లులు రీఎంబర్స్‌మెంట్ చేయబడుతాయి. కేవలం గుర్తింపు ఉన్న వైద్యశాలలో చికిత్స చేసుకున్నప్పుడు!! అలా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొంది, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకే చికిత్స అందిస్తున్న వైద్యశాల 'పార్థ'

తనే చేశాడు. కానీ తాతయ్య కొద్దిగా నీరసంగా వున్నట్లు కనిపించాడు. ఆలస్యంగా లేవటం వలన కంగారుగా టిఫిన్ చేసి ఆఫీసుకి వెళ్ళిపోయాను. మధ్యాహ్నం భోజనం చేసేటప్పుడు కేరేజీలో పాయసం, పులిహోర చూశాను. అప్పుడు గుర్తొచ్చింది... ఆరోజు తాతయ్య పుట్టినరోజని. నేను శుభాకాంక్షలు చెప్పలేదని కాబోలు, ఉదయం ముఖం అదోలా పెట్టుకున్నాడు. ప్రయాణ బడలికేమో అనుకున్నాను. ''సరే సాయంత్రం వెళ్ళేటప్పుడు కేక్ పట్టుకెళ్లాంలే'' అనుకుని మరలా ఆఫీసు పనిలో నిమగ్నమైపోయాను. సాయంత్రం 4 గంటలకు మా ఫ్రెండ్ ఫోన్ చేసి వందన పార్కులో మ్యూజికల్ నైట్ వుందని, టికెట్స్ కొన్నామని చెప్పేసరికి ఎగిరి గంతేశాను. నాకు సంగీతమంటే మహా ప్రాణం. ఆరోజు రాత్రి 2 గంటల వరకు వందన పార్కులో బాగా ఎంజాయ్ చేసి, దగ్గరలో వున్న స్నేహితుడి రూమ్‌కి వెళ్ళి పడుకున్నాం.

ఉదయం లేచి 9 గంటలకు ఇంటికి చేరుకోగానే, తలుపులు కూడా వేసుకోకుండా, కుర్చీలో కూర్చునే డైనింగ్ టేబుల్ మీద తల పెట్టుకుని గాఢంగా నిద్రపోతున్న తాతయ్యను చూసేసరికి నాకు పరిస్థితి అర్థమైంది. 'పాపం నాకోసం చూసి చూసి అన్నం కూడా తినకుండా పడుకున్నట్లున్నాడు' అనుకుని తాతయ్యను లేపి -

''ఏంటి తాతయ్యా? నేను రాకపోతే నువ్వు అన్నం తినడానికేమైంది? మరీ చాదస్తం నీది... నీ ఆరోగ్యం ఏమవుతుంది?''

''నిన్న నా పుట్టినరోజు కదా! ఏ రాత్రికైనా వచ్చేస్తావనుకున్నానురా''

''వద్దామనే అనుకున్నాను... కానీ ఫ్రెండ్స్‌తో కలిసి మ్యూజికల్ నైట్‌కి వెళ్ళి మరిచిపోయాను...'' ఏమీ ఆలోచించకుండా నా సహజ ధోరణిలో అనేశాను.

''మరిచిపోయావా'' అంటూ చిన్న వెర్రి నవ్వు నవ్వి శూన్యంలోకి చూసిన తాతయ్య చూపులో భావం అర్థమైనప్పటికీ, అర్థం కానట్లుగానే ఉండటం మంచిదని అప్పటికి అనిపించింది.

''సరే... సరే... నా కాలు బాగా నొప్పిగా వుంది. నువ్వు స్నానం చేస్తే స్కూటర్ మీద గుడికి వెళ్దాం తయారవ్వు...''

''అబ్బా.. తాతయ్యా.. కాలు నొప్పిగా ఉన్నప్పుడు కూడా గుడికి వెళ్ళాలా? ఈరోజు మానేస్తే ఏమైంది? ఇప్పుడు మా ఫ్రెండ్స్ వస్తారు. సాయంత్రం తీసుకెళ్తాలే'' చిన్న చిరాకు మొహం పెట్టి అనేసరికి ''సరే నేను రిక్షాలో వెళ్ళొచ్చేస్తాను. ఈలోగా నువ్వు తయారవ్వు, నేనొచ్చి టిఫిన్ చేసి పెడతాను''

''ఏంటి తాతయ్యా... మరీ మొండిగా మాట్లాడతావు. ఇప్పుడు కాళ్లీడ్చుకుంటూ గుడికి వెళ్లకపోతే ఏమైందని?'' అంటూ మొహం చిట్లించాను.

''ఏంట్రా.. చనిపోయాడనుకున్న తాతయ్య తిరిగి వచ్చాడనే అనుభూతి రెండు నెలల్లోనే పలచబడ్డట్టుందే!'' అన్న తాతయ్య మాటలు నన్ను దెప్పిపొడిచినట్లనిపించి ''ప్రతీ చిన్న విషయానికి ఎందుకలా మాట్లాడతావు? అయినా మీ ముసలోళ్లకి ఉన్నంత ప్రేమాభిమానాలు మా పిల్లలకు ఉంటాయనుకుంటున్నావా! మీకింకే పని ఉండదు. ఖాళీగా ఉంటూ ఏ పని చేయాలో తెలియక కొందరు, ఏ పనీ చేయలేక కొందరు, అందరి మీదా అభిమానాలు ఒలకబోస్తూ కాలం గడిపేయాలనుకుంటారు. మాకు అలా కాదు కదా! ఇంకా ఎదగాలి, చాలా సాధించాలి... బోలెడంత భవిష్యత్తు ఉంది అనిపిస్తుంది. ఇదంతా మీరు అనుభవించేశారు. ఇప్పుడు మేము మీ దగ్గరే కూర్చోవాలనుకుంటే ఎలా?'' నా మాటలు పూర్తికాకుండానే తాతయ్య బాధతో కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఓదార్చాలనిపించినా ఏదో తెలియని అహం అడ్డొచ్చి... ఎలాగూ కాసేపటికి సర్దుకుంటాడులే అనుకున్నాను. స్నానం చేయడానికి వెళ్తున్న నావైపు చూసి ''సరే గుడికి వెళ్ళనులే.. నువ్వేమీ ఇవ్వన్నీ మనసులో పెట్టుకోకు'' అని కళ్లు తుడుచుకుంటూ ''ఏ టిఫిన్ కావాలి'' అని అడిగేసరికి ''నీ ఇష్టం తాతయ్యా'' అని చెప్పి స్నానానికి వెళ్ళిపోయాను.

కనీసం ఈ వృద్ధాప్యంలోనైనా ప్రేమ కోరుకునే అర్హత నాలాంటి వారికి లేదంటావా? పది రోజులు బాగుంటే, పది రోజులు అశ్రద్ధ, చిరాకు... 25 సంవత్సరాలు పెంచినా ఎప్పుడూ తల్లిదండ్రులు బిడ్డలను భారం అనుకోరు కదా! మరి మీలాంటి వాళ్ళందరూ మమ్మల్ని భారం అని ఎందుకు అనుకుంటారు?

***

వారం రోజులు గడిచినా సరే తాతయ్య మామూలుగా మాట్లాడలేదు. ముభావంగా ఉంటూ... తన పనులు తాను చేసుకుంటూ, ముక్తసరిగా మాట్లాడుతూ, రామకోటి రాసుకుంటూనో, భగవద్గీత చదువుకుంటూనో, ధ్యానం చేసుకుంటూనో గడపడానికి ఎక్కువగా ప్రయత్నించాడు.

నా మాటల వల్లే తాతయ్య మనసు నొచ్చుకుందని తెలిసినా... కొన్నాళ్ళకు సర్దుకుంటాడులే... ఈ ముసలి వయసే అలాంటిది అని సరిపెట్టుకున్నానే కానీ ... తాతయ్యని క్షమించమని అడగాలని, తాతయ్యతో మాటలు కలపాలని మాత్రం అనుకోలేకపోయాను.

***

రోజూ నేను లేవకముందే తాతయ్య నా గదిలో బెడ్‌కాఫీ ఫ్లాస్కులో పోసి ఉంచేవాడు కానీ ఆరోజు లేచి చూసేసరికి బెడ్‌కాఫీ లేదు. తాతయ్యను పిలిస్తే పలకలేదు. ఇల్లంతా వెతికినా కనిపించలేదు. నాకు కొద్దిగా కంగారు పెరిగింది. చెప్పకుండా ఎక్కడికీ వెళ్ళడు కదా! అని వీధి గేటు తీసి బయటకు వెళ్ళేసరికి రోడ్డుమీద చాలామంది గుమిగూడి ఉన్నారు. ఒకావిడ ఆ గుంపులోంచి బయటకు వస్తూ ''పాపం ఆ ముసలోడికి ఈరోజుతో భూమ్మీద నూకలు చెల్లిపోయాయి'' అనుకుంటూ వెళ్ళిపోతున్న ఆవిడ మాటలు వింటూనే నా ఒళ్ళు చల్లబడిపోయింది. పరుగెత్తుకుంటూ వెళ్ళాలనిపించినా అడుగు వెయ్యలేకపోతున్నాను.

'తాతయ్యేమో ... అనుకోవడానికే చాలా భయం వేస్తోంది... తాతయ్య కాదేమో... హు... హు... తాతయ్య కా కూడదు'' అనుకుంటూ గుంపు దగ్గరికి వెళ్ళానే కానీ లోపలికి వెళ్ళలేకపోతున్నాను.

ఈలోగా ఒక ముసలావిడ పరుగెత్తుకుంటూ వచ్చి ''అయ్యో, అప్పుడే నీకు నూరేళ్ళు నిండిపోయాయా? నాకు దిక్కెవరు అయ్యా! .. నన్నూ నీతోటే తీసుకెళ్ళిపో'' అంటూ గుంపును తోసుకుంటూ వెళ్ళింది. ఆవిడ ఏడుపు చూసి నాకూ ఏడుపు వచ్చినప్పటికీ, తాతయ్య కాదని తెలిసే సరికి ఆనందమనిపించింది. ఇంటిలోకి వెళ్ళి చూద్దాం.. ఈపాటికి వచ్చేసే ఉంటాడు అనుకుంటూ ఇంట్లోకి వస్తుంటే వంటింట్లో చప్పుడు వినిపించింది.

'హమ్మయ్య తాతయ్య వచ్చేశాడు... కాఫీ పెడుతున్నట్లున్నాడు' అనుకుంటూ వంటింట్లోకి వెళ్ళి చూసేసరికి పిల్లి పాలు తాగేసి వెళ్ళిపోయింది. ఆ పక్కన కాఫీ పొడి డబ్బా మీద ఒక లెటర్ ఉంది... తాతయ్య చాలా తెలివైనోడు. కాఫీ పెట్టుకోవడానికి ఎలాగైనా వంటింట్లోకి వస్తాను కదా అనుకుని అక్కడ పెట్టుంటాడు. తీసి చదవాలంటే భయం అనిపించినా గుండె రాయి చేసుకుని చదవక తప్పలేదు. అందులో ఇలా రాసి ఉంది.

***

''చిట్టీ, నాకు నీ ప్రేమ కావాలి. అది నీ దగ్గర లేదు. ఎంతకాలం రాజీపడి నీ నుంచి ప్రేమాభిమానాలు ఆశించి బ్రతికినా ఆ ఆశలు అడియాసలే అవుతున్నాయి. నువ్వు నన్ను తప్పక, గతిలేక, అయ్యో పాపం అన్నట్లుగానే చూస్తున్నావనిపిస్తోంది... ఇంత వరకూ నిన్ను నేను చూశాను, ఇప్పుడు నువ్వు నన్ను చూడాలి అనే స్వార్థంతో ఆలోచించకపోయినా.. కనీసం ఈ వృద్ధాప్యంలోనైనా ప్రేమ కోరుకునే అర్హత నాలాంటి వారికి లేదంటావా? పది రోజులు బాగుంటే, పది రోజులు అశ్రద్ధ, చిరాకు... 25 సంవత్సరాలు పెంచినా ఎప్పుడూ తల్లిదండ్రులు బిడ్డలను భారం అనుకోరు కదా! మరి మీలాంటి వాళ్ళందరూ మమ్మల్ని భారం అని ఎందుకు అనుకుంటారు? అయినా ఇవ్వన్నీ ఎందుకు భరించాలి? చనిపోయిన వాళ్ళు బ్రతికొస్తే ఎంత బాగుంటుందో అని బ్రతికున్నవాళ్ళు చాలామంది ఊహిస్తారు. కానీ నిజంగా వాళ్ళు బ్రతికొచ్చినా... నీలాంటి స్వభావం ఉన్న వాళ్ళందరూ బ్రతికొచ్చిన వాళ్లకి ఖచ్చితంగా ఇలాంటి గతే పట్టిస్తారు. అయినా ఇప్పుడు నీకు స్వంతంగా ఎగరగలిగేంత పెద్ద రెక్కలే వచ్చాయని తెలిసిపోయింది.

అందుకే రాజీపడి బ్రతకలేక, ఈ శేష జీవితాన్నైనా సరే భవబంధాలకు అతీతంగా, దైవన్నాస్మరణకు దగ్గర కావాలని, నీ మూలంగా నాకు ఈ జ్ఞానోదయం కలిగినందుకు నీకే కృతజ్ఞతలు తెలుపుతూ.. నీ మీద కోపం వచ్చి మాత్రం నేను వెళ్ళి పోవట్లేదని... జీవిత పరమార్థమనే గమ్యంవైపు ప్రయాణం ఆరంభించిన ఈ తాతయ్య గురించి వెతికి మీ బంగారు భవిష్యత్తు వృధా చేసుకోవద్దని కోరుతూ, సుదీర్ఘమైన ఈ లేఖ రాసి నిన్ను విసిగించి వుంటే అన్యథా భావించవద్దని ఆశీస్సులతో....

- తాతయ్య

***

నా ప్రమేయం లేకుండానే వస్తున్న కన్నీళ్ళను తుడిచేసుకున్నాను. నాకు ఇకపై ఏడ్చే అర్హత కూడా లేదనిపించింది. గతంలో పశ్చాత్తాపం పడినట్లే పడి మరలా తప్పు చేశాను. నేను మారాలి. అవును నాలాంటి వాళ్ళందరూ మారాలి. ★